జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 22 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

- విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు
- యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణః ప్రధాని నరేంద్రమోదీ
- యోగాంధ్ర ఒక చరిత్ర ః సీఎం చంద్రబాబు
- యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవంః డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం**

విశాఖలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ రికార్డును సాధించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ప్రపంచ దేశాలను కలిపింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది - మిగతా3లో



## రాష్ట్రానికి ఒక కొత్త దిశ

- విశాఖను ఐటీ హబ్‌గా మలిచే దిశగా లోకేష్..
- ఐదు లక్షల ఉద్యోగాల హామీ
- మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉంది
- అందరితో కలిసి పనిచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం


# సరికొత్త చరిత్ర..

- యోగా డేపై సీఎం చంద్రబాబు
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాం
- ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమం
- యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారు
- 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు




**విశాఖపట్నం**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో నిర్వహించిన యోగా డే విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యం తోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర - మిగతా3లో



## పాక్ గొంతు ఎండాల్సిందే

- పాక్‌కు వెళ్లాల్సిన నీళ్లను రాజస్థాన్‌కు మళ్లిస్తాం
- "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం
- కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం.
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- భారత్‌లో ఏ ఉగ్రదాడి జరిగినా పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం'
- అన్ని సమస్యలపై భారత్‌తో చర్చకు సిద్ధమే
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

- చంద్రబాబు పని అయిపోయింది
- ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయింది
- కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు
- మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు.
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**గుంటూరు**

ముఖ్యమంత్రిగా చంద్రబాబు పని అయిపోయిందని.. ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. యోగా డే పేరుతో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారంటూ.. శనివారం మధ్యాహ్నం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు. చంద్రబాబు - మిగతా3లో



## ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

- కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోంది
- భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోంది
- ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ

## విశాఖ వేదికగా యోగాంధ్ర వరల్డ్ రికార్డ్

- ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసింధి
- యోగాంధ్రను విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారు
- రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విశాఖపట్నం**

విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర అరుదైన రికార్డ్‌ని సొంతం చేసుకుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసిందని అన్నారు. యోగాంధ్రను - మిగతా3లో






## ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

- రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ
- సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు
- ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే

# యువత పోరును జయప్రదం చేయండి.

యువతకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి పిలుపు.

**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి)**: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్వర్యంలో జూన్ 23 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమం సంబంధించిన యువత పోరు పోస్టర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయం నందు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వంశి యాదవ్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువత 20 లక్షల ఉద్యోగాలు కలిపిస్తాం ఉద్యోగాలు రాని నిరుద్యోగ యువతకు నేలకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చోప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సరం అయిపోయిన ఇంతవరకు ఇస్తామని చోప్పిన 20లక్షల ఉద్యోగాలు ఉసులేదు.3వేలు రూపాయల నిరుద్యోగ భృతి లేదు. రూపాయిలు కనీసం రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో నిరుద్యోగ భృతి ఒక్క రూపాయి కేటాయించిన దకలాలు లేదు.గతంలో 2014 నుండి 2019 టిడిపి ప్రభుత్వం లో కూడా ఇలాగే నిరుద్యోగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో మోసం చేసారు చంద్రబాబు మరల అదే మాదిరిగా యువతను మోసం చేసేస్తున్నారు.ఉద్యోగాలు ఇవ్వపోగ ఉన్న ఉద్యోగాలు కూడా 3లక్షల పైన తీసివేయ దం జరిగింది.అదే విధంగా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మేంట్ విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తులతో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని తెలిప్యారు. జగన్మోహన్ రెడ్డి తిసుకోచ్చిన అమ్మవాడి పతకాన్ని తల్లికి వందనం పేరు మార్చి అమలు చేస్తున్నారు.తల్లికి వందనం పతకం ద్వారా ఇంక చాలా మంది తల్లులకు డబ్బులు అందక బ్యాంకుల చుట్టు, సచివాలయాల చుట్టూ తిరగల్సిన దుస్థితి ఏర్పడింది. యువతకు 20 లక్షల ఉద్యోగా లు, నిరుద్యోగ భృతి,విద్యార్థు లకు ఫీజు రీయంబర్స్ మేంట్ నిధులు విడుదల చేసేంత వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తేలిప్యారు.జూన్ 23వ తేదీన అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువత పోరుకు గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు,విద్యార్థులు బారి స్థాయిలో పాల్గొని




జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఎం డి ఆర్.ఖలిల్, ఉపాధ్యక్షులు నవీన్, సూర్య, పంచాయితి రాజ్ నియోజక వర్గం అధ్యక్షుడు తిక్కస్వామి, వాలేంట్రి విభాగం అధ్యక్షుడు పవన్,యువజన విభాగం నాయకులు చుక్కశిన, కేశవ, గోవిందు,దేవ,ఫయాజ్, ప్రశాంత్,మధు,పవన్,జాఫర్, జిలాన్,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల పాక దగ్ధం.పాకలో లో రెండు గేదెలు, ఒకటి క్షేమం, మరొక గేదె పరిస్థితి విషమం.



70శాతం శరీరం కాలిపోయిన లక్షా యాభై వేల ఖరీదు గల సూడి గేద.
దిక్కు తోచని స్థితిలో పాడి రైతు.



**పోడూరు, జూన్ 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరిజిల్లా పోడూరు మండలం గేదె ప్రమాదవ సాత్తు పాక అంటుకొని గేదె శరీర భాగం 70శాతం కాలిపోయింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాలప్రకారం రోజువారీ విధంగానే శనివారం దోమలకు పొగ పెట్టేందుకు ఎండి గడ్డితో మంటవేసి పొగ పెట్టారు. గాలికి మంటలు వ్యాపించి పాకకు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. ఈక్రమంలో సూడి గేదె శరీరం 70శాతం కాలి గాయాలపాలైంది. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన పరుగులు పెట్టేసరికి పాక పూర్తిగా దగ్ధమైంది. పాకలో ఉన్న రెండవగేదె తాడు ను స్థానిక రైతులు కోసివేయడంతో ప్రమాదం తప్పింది. రెవిన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వగా విఆర్ఓ సలీమ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వైద్య సిబ్బంది శ్రీవాస్ వైద్యం అందించారు.రెండురోజులు గడిస్తేనే గాని చెప్పలేమని పశు వైద్యులు తెలిపారు. దీనితో పాడిరైతు లబోదిబో మంటూ దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.గేదె విలువ సుమారు 1లక్షా ఏభై వేలు ఉంటుందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు చికిలే మసేనరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## మాజీ సైనికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి:

తాండ్ర సాంబశివరావు




**బాపట్ల జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాప్ రిపోర్టర్)** విజయనగరం జిల్లా నేతాజీ మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దింటి గుణాకర్, బాపట్లలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరిగింది.రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర స్పందిస్తూ, జూలై 20న అనంతపురంలో నిర్వహించనున్న జనరల్ బాడీ మీటింగ్ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత శాఖల అధికారులతో, మంత్రులతో సంప్రదింపులు జరిపి తగిన పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దింటి గుణాకర్‌కు బాపట్ల అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. సంఘం సభ్యులు దుశ్శాలువా, పూలమాలతో గౌరవించారు .కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సలహాదారులు తోట దుర్గారావు, సీనియర్ మాజీ సైనికులు రాయపూడి శ్రీనివాసరావు, డి వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, రుక్మధరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు.

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దేశంలో ఏ ఉగ్రదాడి జరిగినా పాకిస్థాన్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో ఆయన యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. పాక్ ఇలాగే ఉగ్రవాదానికి మద్దతిస్తూ ఉంటే.. అందుకు ఆ దేశం అత్యంత దారుణమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య

# చరిత్ర సృష్టించిన యోగాంధ్ర





యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది
గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించడం సంతోషకరం
యోగా ప్రాముఖ్యతను విస్తృతం చేసిన కూటమి ప్రభుత్వం
ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** విశాఖ నగరంలో ఆర్కే బీచ్ రోడ్ లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం చరిత్ర సృష్టించిందని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. శనివారం నాడు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ సాగర తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం లో ఆయన పాల్గొని అందరితో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది పాల్గొన్న ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు ఈ కార్యక్రమం ద్వారా యోగా ప్రాముఖ్యతను తెలియజేశారని ,దీంతో యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తుందని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంతో ఒక మైలు రాయిని సాధించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించడం ఒక గర్వించదగ్గ విషయమని కొనియాడారు. యోగా తోనే ఆరోగ్యవంతమైన జీవన శైలిని సాధించడం సాధ్యపడుతుందని ,ఇంతటి గొప్ప విషయాన్ని ప్రపంచానికి తెలియబరించేలా కూటమి ప్రభుత్వ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ,ఆమదాలవలస జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ ,వివిధ శాఖల మంత్రులు , ఎమ్మెల్యేలు ,ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్న ఒంటరిగా లేడూ ఇంటికే వస్తున్నాం

రైతుకు కలెక్టర్ ధీమా



**బాపట్ల జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు వ్యవహారంలో రైతులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ప్రతిఒక్క ఆకు కొనుగోలు చేస్తుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులందరికీ ఈ విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని, సీఎం యాప్‌లో రైతుల పేర్ల నమోదు వేగంగా పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటివరకు 1,961 మంది రైతుల వివరాలు నమోదు చేశామని తెలిపారు.నాణ్యమైన హెచ్‌డీఆర్, హెచ్‌డీఎం రకాల బ్లాక్ బర్లీకి రూ.120, నాణ్యత తక్కువగా ఉన్న హెచ్‌డీఎక్స్ రకానికి రూ.60 ధరను నిర్దేశించినట్టు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఏడు కొనుగోలు కేంద్రాలు నడుస్తుండగా, రోజుకు ఒక్కో కేంద్రంలో 50 టన్నులు కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.20 లక్షల విలువైన 201 క్వింటాళ్ల కొనుగోలు పూర్తయిందని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దుష్ప్రచారాన్ని నిరోధించేందుకు అధికారులు పర్యవేక్షణ కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన, కరపత్రాల ద్వారా సమాచారాన్ని చిత్తశుద్ధిగా విస్తరించాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్‌ఫెడ్ ఏడి కరుణశ్రీ, డిప్యూటీ కలెక్టర్ లవన్నతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఒకేసారి 25,000 మంది విద్యార్థులు సూర్య నమస్కారం..

గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన గిరిజన విద్యార్థులు..



**జూన్ 21, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మంత్రి లోకేష్ తో కలిసి పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.. విశాఖ వేదికగా గిరిజన విద్యార్థులు గిన్నిస్ బుక్ రికార్డు సాధించారు.. ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో 25 వేల మంది విద్యార్థులు 108 నిమిషాలలో 108 సూర్య నమస్కారాలు చేసి ఈ రికార్డును సాధించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావ్ జావెద్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు గర్వించదగ్గ నా రోజు అని దేశం మొత్తం విశాఖ వైపు చూస్తోందని తెలియజేశారు. గిరిజన విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలకు మారుపేరుగా నిలిచి గిన్నిస్ బుక్ రికార్డు సాధించారని కొనియాడారు. ఈ రికార్డును ప్రధాని మోడీకి కానుకగా ఇస్తున్నామని పేర్కొన్నారు.

## యోగ " చేస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి శ్రీ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు




**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం జిల్లేడుబుడకలగ్రామంలో "యోగ" కార్యక్రమంలో పాల్గొని "యోగ " చేస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి శ్రీ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో మనకు ఎదురవుతున్న సవాళ్లు జీవన విధానం నేపథ్యంలో యోగా సాధన కీలకంగా మారింది అన్నారు, ఒత్తిడి ఆందోళన నుండి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ యోగాను చేయాలని కోరారు యోగ సాధన వల్ల మానసికంగా భౌతికంగా దృఢత్వం కలిగి ఉంటారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.





**పోడూరు, జూన్ 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి గంగాధర్,తాహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపీడీవో మంగా కుమారి, ఎంపీపీ సబ్బితి సుమంగళి, తెలుగుదేశం నాయకులు రమేష్ రాజు, ఉద్యోగులు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని యోగా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడంతో ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు పొందవచ్చునన్నారు.

## మృతుల కుటుంబాలకు చింతాడ పరామర్శ



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను వైసిపి ఆమదాలవలస నియోజకవర్గం ఇన్చార్జి చింతాడ రవికుమార్ పరామర్శించారు. ఆమదాలవలస మండలం కొర్లకోట , చీమలవలస , పొందూరు మండ కేంద్రంలో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో పొందూరు కు సంబంధించి అనకాపల్లి రామకృష్ణ ,అనకాపల్లి నాగరాజు , రాంబిల్లి అప్పారావు, వైసిపి నాయకులు , కార్యకర్తలు ఉన్నారు

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

పోలవరం ఎంపిడిఓ చెరుకూరి. శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 21** పోలవరం మండలంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలవరం ఎంపిడిఓ చెరుకూరి. శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు యోగ ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం తాసిల్దార్ సాయిరాజు, పోలవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.కె వలి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యోగ మాస్టర్ డాక్టర్ బీర. విజయ బాబు, పర్యవేక్షణలో స్కూల్ విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులు, కూటమి నాయకులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సాయిరాజు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమశిక్షణతో యోగాను అభ్యసిస్తే ఆరోగ్యవంతులు కాగలరని, తద్వారా మానసిక ఒత్తిడి, చికాకులను జయించవచ్చు అని అన్నారు. యోగా, ధ్యానం చేయడం వలన మానసిక ఒత్తిడిని జయించవచ్చని, దీర్ఘకాలిక రోగాలను నియంత్రించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు తప్పకుండా యోగాను చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓపి ఆర్ డి యు రాజారావు, జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు కుంచే దొరబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, వెలుగు ఏపీఎం జేమ్స్, బిజెపి నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల రాంబాబు, పోతుల శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.






# ఘనంగా తమ్మినేని తనయుని జన్మదిన వేడుకలు

చిరంజీవి నాగ్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం,వాణి దంపతులు ,పలువురు నాయకులు

**ఆమదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్:** మాజీ సభాపతి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, వాణిశ్రీ దంపతులు ముద్దుల తనయుడు వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వేద పండితులు చిరంజీవి నాగ్ కు ఆశీర్వచనాలు అందేజేశారు ఆమదాలవలస తన నివాసంలో నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నాలుగు మండలాలు మున్సిపాలిటీ కి చెందిన నాయకులు కార్యకర్తలు మరియు తమ్మినేని అభిమానులు చిరంజీవి నాగ్ కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆముదాలవలస పట్టణానికి చెందిన పలు సంఘాల ప్రతినిధులు, సామాజిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చిరంజీవి నాగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తమ్మినేని అభిమానులు చిరంజీవి నాగ్ కేక్ కట్ చేయించి, బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ముందుగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు తమ్మినేని సీతారాం వాణిశ్రీ దంపతులు తమ ముద్దుల తనయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి...ఆశీస్సులు అందజేశారు. భవిష్యత్తులో తమ తమ్మినేని కుటుంబ రాజకీయ వారసత్వాన్ని నిలిపేలా ముందుండాలని వారు ఆకాంక్షించారు. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో చిరంజీవి నాగ్ ఉన్నతి పదవి అలంకరించేలా దైవానుగ్రహం కలగాలని పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ ,వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు,పొందూరు ఏ.ఎం.సి మాజీ చైర్మన్ బాడాన సునీల్, పెనుబర్తి సర్పంచ్ ప్రతినిధి తమ్మినేని మురళీ ,నాలుగు మండలాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.





# భీమవరం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం







**భీమవరం జూన్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శనివారం భీమవరంలో జరిగింది. ఈ సమావేశంలో నరసాపురం జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు, పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు, నియోజకవర్గ ఇంచార్జి చినిమిల్లి వెంకటరాయుడు, శాసన మండలి సభ్యులు కావూరి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రాజు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు దక్కుతుందన్నారు. మురళీ కృష్ణం రాజు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని, భీమవరంలో 2029లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం హామీల అమలులో విఫలమై ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, బూత్ లెవెల్ కార్యకర్తలు, మహిళా నేతలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ జైల్లో ముద్దాయిలతో యోగా అభ్యాసం

**బాపట్ల జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల సబ్ జైల్లో శనివారం ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల న్యాయ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సబ్ జైలు అధికారి ఆర్. వీరేంద్ర ప్రతాప్, ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ ముద్దాయిలతో కలిసి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యోగా ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది మానసికంగా ప్రశాంతత, ఆత్మ నిబద్ధత కలుగుతుందని పేర్కొన్నారు. ముద్దాయిల జీవితాల్లో మార్పునకు ఇది దోహదపడుతుందన్నారు. యోగా పాటించడం ద్వారా పునరావృత నేరాల నుండి దూరంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపర్నెంట్ ఎస్ పాండురంగారెడ్డి గూండా వెంకట లక్ష్మీనారాయణ కోళ్ల పూడి కోటయ్య స్వామి విష్ణువర్ధన్ స్వామి బీమా లీలా కృష్ణ సిహెచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## యోగాను క్రమం తప్పకుండా సాధన చెయ్యాలి.

శాప్ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 21** పోలవరం మండలం చేగొండపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ జారం సీతామహాలక్ష్మి, శాప్ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం, సర్పంచ్ సీతామాలక్ష్మి, శాప్ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి మాట్లాడుతూ... యోగాను క్రమం తప్పకుండా సాధన చేస్తే శారీరక,మానసిక ఆరోగ్యం బలపడుతుందన్నారు. ఏడుపదుల వయసులో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల తో పాటు పలువురు సెలెబ్రెటీల ఆరోగ్యం,ఫిట్నెస్ ల రహస్యం రోజూ యోగా సాధన చేయటమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులతో యోగా దినోత్సవం



**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీకాకుళం పట్టణంలో గల ఆకృతి ప్లేస్కూల్ లో చిన్నారులతో యోగాసనాలు వేయించారు.అంతే కాకుండా పాఠశాలలో నిత్యం ఉపాధ్యాయులు, పిల్లలు యోగాసనాలు వేస్తుంటారని,చిన్నతనంలోనే పిల్లలకి యోగా నేర్పించడం వలన వారు పెద్దయ్యాక ఎటువంటి దుస్సంఘటనలకు పాల్పడకుండా సమాజంలో ఉన్నతమైన స్థితికి చేరుకో గలుగుతారని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

## గాయపడిన టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



**కాకినాడ జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు.నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా, రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడ సిద్ధార్థ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న టీడీపీ నాయకుడు జువ్విన వెంకటేశ్వర రావు తిరుపతిరావును పరామర్శించారు. పెద శంకర్లపూడి గ్రామానికి చెందిన తిరుపతిరావును ఆమె ప్రోత్సహించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రైతుల, కార్యకర్తల సంక్షేమానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. పరిస్థితిని డాక్టర్లతో అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పలువురు పార్టీ నేతలు కూడా ఉన్నారు. పరామర్శ సందర్భంగా స్థానికంగా పలువురు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సందర్భంగా ఆయుష్ యోగ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల జిల్లా**



**బ్యూరో జూన్ 21(ప్రజా జ్యోతి)** నంద్యాల ఆయుష్ యోగ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం 11 వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై అక్కడ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి యోగ డే శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ప్రజలు, యువకులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ శారీరక, మానసిక, ప్రశాంతతకు యోగ ఉపకరిస్తుందని అనునిత్యం యోగ సాధన చేయడం ద్వారా పలు రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. దైనందిని జీవితంలో ఎంతో ఉపయోగకరమైన యోగాను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్యం యోగ సాధన చేయడం ద్వారా పని ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రస్తుత బిజీ ప్రపంచంలో యోగాను భాగంగా చేసుకోవటం అత్యవసరం అని పేర్కొన్నారు. అలాగే స్థానిక టేక్ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన ప్రభుత్వ యోగ డే ప్రోగ్రాం నందు కూడా పాల్గొనడం జరిగిందని తెలిపారు . అలాగే 3 లక్షలకు పైగా అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖపట్నంలో చంద్రబాబు గారి నాయకత్వంలో నిర్వహించడం ద్వారా ప్రపంచ రికార్డు సృష్టించామని, ఇవి తెలుగు వారందరూ గర్వపడేక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడం సంతోషకరమన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ప్రపంచానికి అందించి జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం గా నిర్వహించేందుకు ప్రధాని మోడీ చేసిన కృషి మరువలేనిదాన్నరు. ఈ కార్యక్రమంలో ఆయుష్ యోగ సేవా సమితి వ్యవస్థాపకులు ఆనంద్ గురూజీ , కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , బింగు మల్లే శ్యాంసుందర్ గుప్తా , బుగ్గ రాముడు , గోవింద నాయుడు , కామిని మల్లికార్జున , అప్జల్ , బద్రి శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డ్ లో మండల అధికారులతో యోగాంధ్ర కార్యక్రమం





**పాతపట్నం జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం 11,వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా పరిశీలకులు ఎమ్.ఎస్ సతీష్ ద్వారా మార్కెట్ యార్డ్ లో మండల అధికారులు ఎంపీడీవో టి చంద్రకుమారి, మండల స్పెషల్ ఆఫీసర్ మంచు కరుణాకర్ రావు, డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది మండల పలు శాఖల అధికారులతో యోగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలో గల అన్ని పాఠశాలలు,సచివాలయా ల్లో 162 వేదికల్లో యోగా చేయాలని,జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు 18 సచివాలయాల్లో 18 మందిని నోడల్ అధికారులును నియమించడం జరిగిందని.వీరి ద్వారా కార్యక్రమాలు చేపట్టామని,అలాగే 162 వేదికల్లో యోగా చేయించుటకు ఇంచార్జీలను నియమించడం జరిగిందని, గ్రామాల్లో ప్రజలు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు యోగా లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని,3 వ శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రదేశాల్లో క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని,మొక్కలు నాటాలని కోరామని తెలిపారు.ప్రతి ఒక్కరు దినచర్లలో యోగా బాగంగా అయ్యేవిధంగా అలవర్చుకోవాలని అలాచేయడం వలన శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ప్రతిరోజు యోగ ధ్యానం చేస్తూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు భరోసా

**చివరి ఆకు వరకూ కొనుగోలు చేస్తాం**
**కలెక్టర్ వెంకట మురళి**



**బాపట్ల జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పేర్కొన్నారు. శనివారం పర్చూరు మండలంలోని వెర్‌హౌస్ గౌడన్‌లో ఏర్పాటు చేసిన బ్లాక్ బర్లీ పొగాకు రెండవ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పర్చూరు మండలంలోని నాగులపాలెం గ్రామంలో రైతులు నిల్వ ఉంచిన పొగాకు బేళ్లలను పరిశీలించారు. అక్కడి మహిళా రైతు పద్మావతితో నేరుగా మాట్లాడిన కలెక్టర్, ఆమె వివరాలను స్వయంగా సీఎం యాప్‌లో నమోదు చేయడం విశేషం. చీరాల స్టేట్ వెర్‌హౌస్ గౌడన్‌లో కూడా కలెక్టర్, పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య పొగాకు కొనుగోలు కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తేమలేని బేళ్లనే మార్క్‌ఫెడ్‌కు తరలించాలంటూ రైతులకు సూచించారు. చివరి ఆకు వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల శ్రేయస్ కోసం పాటుపడాలి,పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి



**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి):** ప్రతినిధి: అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ కు సూపర్డెంట్ గా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ ఆత్మరామ్ ని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ఫ్లవర్ బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియటం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు,నగర అధ్యక్షులు చి.చిరంజీవి, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ పెండింగ్ లొ ఉన్న మూడు నెలల వేతనాలు విడుదల చేయాలని,జీతాలు సక్రమంగా రాక పుటా గడవడానికి రోజు గడవడానికి చాలా ఇబ్బందిక రంగా వుంది.వేతనాలు పెండింగ్ లేకుండా చూడాలని, కార్మికులపై పని ఒత్తిడి పెట్టకుండా పని బారం పెట్టకుండా,పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ,ఈపీఎఫ్ తక్షణమే విడుదల చేయాలని,కార్మికుల శ్రేయస్ కోసం పాటుపడాలని కార్మికులకు బట్టలు,గ్లౌజ్, మాస్కులు అందరికీ బూట్లు తక్షణమే ఇవ్వాలని సూపర్డెంట్ ని ఏఐటీయూసీ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకులు భార్గవి,పద్మ,గీతా భాయ్,శోభ తదితరులు పాల్గొనడం జరిగింది.

## యోగ సాధన తోనే ఏకాగ్రత ఏకైక మార్గం....

బీజేపీ ఇన్చార్జ్ డా శరత్ కుమార్..



**మెలియాపుట్టి జూన్ 21, ప్రజాజ్యోతి న్యూస్** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మెళియాపుట్టి మండలం చాపర గ్రామంలో నిర్వహించిన "యోగాంధ్ర"కార్యక్రమంలో పాల్గోనీ యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిత్య జీవితంలో యోగా సాధనను భాగంగా చేసుకుంటే మానసిక ప్రశాంతత, శారీరక శక్తి సంతులనం దక్కుతుందని యోగాసనాలు వేయడం జరిగింది.అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించి. "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత. ఒకరిని చూసి మరొకరు ప్రేరణ పొందాలి" అని ఆయన అన్నారు అనంతరం మొక్కలు నాటడం జరిగింది...

## వికసిత్ భారత్ సంకల్ప సభ..



**కొత్తూరు జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్** వికసిత్ భారత్ ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి కావడాన్ని పురస్కరించి వికసిత భారత్ సంకల్ప సభ కొత్తూరు మండలంలో మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు. ముఖ్య వక్తగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తోందని, ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సవ్వనా ఉమామహేశ్వరీ, కార్యక్రమ ఇంచార్జ్ సలాన రాఘవ, వలురౌతు ప్రసాద్,పోకతోట సింహాచలం, భూపతి,పంతులు ,ఆఫీస్, కొత్తూరు మండల క్రియాశీలక సభ్యులు,వృత్తి నిపుణులు, నాయకులు, కార్యకర్తలు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గున్నారు.

## మెగా యోగ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలోని తేరు బజారులో మెగా యోగ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అన్న గారు ప్రతీ వ్యక్తి రోజు 40 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ భరత్ నాయక్ పత్తికొండ పట్టణ సిఐలు జయన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ మన పూర్వీకుల నుండి వచ్చిన గొప్ప సంపద యోగ అన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా యోగ ఆంధ్ర కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డును నమోదు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఈరోజు పత్తికొండలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనకు ఎదురవుతున్న సవాళ్లు, జీవన విధానం నేపథ్యంలో యోగ సాధన కీలకంగా మారింది అన్నారు . మనం ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడానికి యోగ సాధన తోడ్పడుతుంది అన్నారు. ఒత్తిడి, ఆందోళనల నుండీ ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరు యోగాను చేయాలని కోరారు. యోగ సాధన వల్ల మానసికంగా భౌతికంగా దృఢత్వం కల్గి ఉంటారు. ప్రతీ ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పట్టణ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుమ్మకోటగ్రామసచివాలయం ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులు.








నాయకులు. సచివాలయ సిబ్బంది.

**అనంతగిరి జూన్ 21.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అంతర్జాతీయ యోగాదినోత్సవంలోభాగంగా అనంతగిరి మండలం గుమ్మ కోట గ్రామపంచాయతీ. గుమ్మ కోట గ్రామ సచివాలయ ఆవరణలో శనివారము నాడు గ్రామపంచాయతీ సర్పంచ్ పాగిఅప్పారావు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం.భీమరాజుల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులు. నాయకులు. సచివాలయ ఉద్యోగ సిబ్బంది. స్థానిక ప్రజానికం కలిసి ఉదయం 6. గంటలకే యోగ కార్యక్రమం ప్రారంభించి యోగాసనాలుచేశారు. అనంతరం సచివాలయం ఆవరణలో నాయకులుఅప్పారావు. భీమరాజు. తదితరులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా గిరిజన రైతులకు సంబంధించి ధాన్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులుభీమరాజు. అప్పారావు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్రలోభాగంగాగుమ్మ కోటగ్రామంలో మొట్టమొదటిసారిగా యోగ కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. గ్రామ కమిటీఅధ్యక్షుడుబొంగచిన్నారావు. విద్యా కమిటీ చైర్పర్సన్ ఎస్. వెంకటేష్. కార్యదర్శి బి. సన్యాసి దేవుడు. కాదురి రవి. స్థానిక విలేఖరి. యూనిట్ ఇన్చార్జి పూజారి సోములు కోటపర్తి సన్యాసి కన్వీనర్.సచివాలయ ఉద్యోగ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు వెయ్యి మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం







ఉత్సాహంగా యోగా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

**శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం యోగా మంచిదని, ప్రతి ఒక్కరు జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలి**
**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. వి. ఉమ**

**జూన్ 21 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం యోగా మంచిదని, ప్రతి ఒక్కరు జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలి అని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. వి. ఉమ అన్నారు. శనివారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యాచురోపతి, పూనా మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖల తరుపున శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి. ఉమ , రిజిస్ట్రర్ ప్రొఫెసర్ ఎన్. రజిని, ఈజీఎస్ గోపాలకృష్ణమూర్తి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ.. జూన్ 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సందర్భంగా మనమందరం సెలబ్రేట్ చేసుకుంటాం అని అన్నారు. ఈ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యోగాంధ్ర అనే కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు చేయడానికి ఒక ప్రోటోకాల్ ఇవ్వడం జరిగింది తెలిపారు. మే 21 నుంచి జూన్ 21 వరకు ప్రతి రోజు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము జనాభా లోని వివిధ కేటగిరి వాళ్లందర్నీ కవర్ చేస్తూ మహిళా విశ్వవిద్యాలయంలో ప్రతి రోజు ప్రోటోకాల్ ని ఫాలో అవుతూ స్టూడెంట్స్ ఒకరోజు టీచింగ్ వాళ్లకి ఒక రోజు నాన్ టీచింగ్ శానిటేషన్ వర్కర్స్ కి, స్వయం సహాయక సంఘాలు, కమ్యూనిటీస్ ప్రతి ఒకరిని కవర్ చేస్తూ ప్రతిరోజు యోగా కార్యక్రమాలు యూనివర్సిటీ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు ముగింపు రోజు మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యాచురోపతి, అకాడమీ ఆఫ్ గాంధీ అండ్ స్టడీస్ వారు విశ్వవిద్యాలయంలో 1000 మంది పార్టిసిపెంట్స్ కి స్పాన్సర్షిప్ ఇచ్చారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా మ్యాట్స్ ,టీ షర్టు, అల్పాహారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారు మాకు పూర్తి సహకారం అందించడం వలన మేము చాలా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.1000 మంది విశ్వవిద్యాలయంలో 400 మంది ఎస్ వి యూనివర్సిటీ తారక రామ స్టేడియంలో పాల్గొనడంజరిగిందని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా సంతోషంగా ఉంది అన్నారు. యోగాని ప్రతినిత్యం జీవితంలో ఒక భాగంగా చేసుకుంటూ మన ఆరోగ్యం కోసం, యోగా యొక్క ప్రాముఖ్యతను మనం తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. యోగా యొక్క ప్రాముఖ్యత చాలామందికి తెలియదని, నిత్యజీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది వివిధ ప్రదేశాలలో పాల్గొన్నారని అన్నారు. ప్రత్యక్షంగా హాజరు కాని వారికి ఆన్లైన్ ద్వారా కూడా యోగా క్లాసు లు ప్రతి రోజూ ఉదయం 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం యోగా చాలా ముఖ్యమైనది కాబట్టి ప్రతి రోజు మన జీవిత లో యోగాను ఒక భాగంగా చేసుకోవాలి అని అన్నారు. రోజూ అర గంట, గంట సేపు యోగా కోసం మనం అందరం సమయాన్ని కేటాయించడం వలన ఆరోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు మీ కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వారికి ప్రతి ఒక్కరికి కూడా యోగా గురించి తెలియ తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఘనంగా యోగాంధ్ర







**జూన్ 21, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జూన్ , 21 వ తేదీన జరిగిన యోగాంధ్ర - 2025 కార్యక్రమం తెల్లని మహాసముద్రాన్ని తలపించింది. పకడ్బందీగా జరిగిన ఏర్పాట్ల మధ్య తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎస్పీ హర్షవర్ధన్ రాజు యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు , వేదిక్ విశ్వవిద్యాలయ ఉపకులపతి రాణి సదాశివ మూర్తి తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు యోగా ప్రాచీన కాలం నుంచి ఉందని, పురాణ సాహిత్యం యోగాధ్యయనాన్ని వివరిస్తుందని, విద్యార్థులు ఈ దేశపు భవిష్యత్తు అని, కాబట్టి చెడు అలవాట్ల జోలికి వెళ్లకుండా , ర్యాగింగ్ వంటి చెడు సంస్కృతిని పారదోలేందుకు కృషి చేయాలని కోరారు. గౌరవ భారత ప్రధాని ఐక్యరాజ్యసమితి అనుమతి పొందేలా ప్రయత్నం చేసి , జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచంతా జరుపుకునే విధంగా చేశారని, నేడు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖపట్నంలో వారు స్వయంగా హాజరవుతున్న సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశానుసారం , 21 ఉదయం యస్వీయూ తారకరామ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం దాదాపు 7 వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. ఈ కార్యక్రమం ఈ డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించడం జరిగింది. విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు, ఉద్యోగులు తోపాటు, తిరుపతి నగరంలో ఉద్యోగులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# లాడ్జి యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించిన కసాపురం సీఐ ప్రవీణ్ కుమార్

**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి):** లాడ్జ్ యజమానులు లాడ్జ్ కి వచ్చే వారి పూర్తి వివరాలు తెలిపిన వారికే రూములు అద్దెకు ఇవ్వాలి. అనుమానాస్పదంగా ఎవరు లాడ్జ్ లకు వచ్చిన పోలీస్ వారికి సమాచారం అందించాలని కసాపురం పోలీస్ స్టేషన్ సిఐ ప్రవీణ్ కుమార్ లాడ్జ్ యజమానులకు సూచించారు.శనివారం కసాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కసాపురం గ్రామం పరిధిలో ఉన్న లాడ్జీల యజమానులను సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై వెంకటస్వామి పిలిపించి వారికీ పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ లాడ్జీల యజమానులను లాడ్జిల యందు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.గదులు అద్దెకు తీసుకునే ప్రతీ ఒక్కరి వివరాలకు సంబందించిన ఐడి కార్డు/ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోవాలి.ప్రతీ ఒక్కరి ఫోన్ నెంబర్ తీసుకొని ఒక్కసారి అట్టి ఫోన్ నెంబర్ వారిదో కాదో సరిచేసుకోవాలి.వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలి. ఎవరి మీద అయినా అనుమానం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించా లని,గదులు ఎక్కువ మందికి ఇవ్వకూడదు. రూమ్స్ కోసం లాడ్జిలకు ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు వారి నుండి ఆధార్ కార్డు, ఐడి కార్డు,తీసుకొని వారు ఏ పని కోసం వచ్చారు,ఎక్కడి నుంచి వచ్చారు అని అన్ని విషయా లు తెలుసుకున్నాకే రూమ్ లు అద్దెకు ఇవ్వాలని తెలిపారు. అలా కాదని వారు ఎవరైతే మాకేంటి మాకు డబ్బులు వస్తే చాలు అనుకుని అపరిచితు లకు ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ లేని వ్యక్తులకి తమ ఇష్టా నుసారంగా రూమ్స్ అద్దెకు ఇస్తే తరువాత లాడ్జిలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన లాడ్జిల యాజమాన్యం, నిర్వాహకుల మీద కూడా కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు. పూర్తి భాద్యత లాడ్జి యజమానిదే అవుతుందని సిఐ హెచ్చరించా రు.రూమ్స్ ఇచ్చిన తరువాత అట్టి వ్యక్తులపై లాడ్జి యజమా నులు ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ ఉండాలని వచ్చిన వ్యక్తులపై ఎలాంటి అనుమా నం వచ్చిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి లేద 100 కి కాల్ చేసి తెలుపాలని అన్నారు.

## విశాఖ యోగాంధ్రకు వరల్డ్ రికార్డు




గిన్నిస్ రికార్డు సృష్టించిన విశాఖ యోగాంధ్ర ఒకేచోట 3.20 లక్షల మంది యోగాసనాలతో రికార్డు కైవసం గిరిజన విద్యార్థుల సూర్యనమస్కారాలకు మరో రికార్డు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కల్పిస్తూ ధ్రువపత్రాలు అందజేసిన గిన్నిస్ సంస్థ ప్రతినిధులు

## జీవో నెంబర్ 3. అమలు కోరుతూ సీ.ఎంను కలిసిన అరకుటి.డి.పి నాయకుడువంతల




**నగేష్ అనంతగిరి జూన్.21 ప్రజాజ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో గిరిజన ప్రాంతంలో ఉన్నతవిద్యఅభ్యసించిన యువతి. యువకులకు. ఉద్యోగ భద్రత రీత్య జీవో నెంబర్ 3. అమలుపర్చి చట్టబద్ధతకు శ్రీకారం చుట్టగా స్థానిక గిరిజన యువతి. యువకులే వివిధ రంగాలలో ఉద్యోగ బాధ్యతలునిర్వహించేవారు. వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి కొద్ది కాలానికే జీవో నెంబర్ 3. ని రద్దు చేయడంతో చదువుకున్న యువతీ యువకులు 75% శాతం ఉద్యోగ అవకాశాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ. అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ట్రెజరర్ వంతల నగేష్ ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి జీవో నెంబర్ 3. అమలుపరిచే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరి విజ్ఞప్తి చేసినట్లు ట్రెజరర్ నగేష్ శనివారం నాడు ప్రజా జ్యోతి కి వివరించారు.

## ఉపాధికూలీల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి.



**సీఐటీయూ.** పోడూరు, జూన్ 21,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ఉపాధికూలీల వేతన బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలని సీఐటీయూ కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం ఆనందరావు పేటలో శనివారం ఉపాధి పనులను అయన పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి వేతన బకాయిలు వెంటనే వారి బ్యాంక్ ఖాతా లోకి జామచేయాలన్నారు.కనీసం 200రోజులు పనికల్పించా లన్నారు. వేతనం రూ. 600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి పనులు కచ్చా డ్రైనేజీ, కాలువలో తూడు, రోడ్డు ప్రక్క జంగిల్ పనులను పునరుద్దించాలన్నారు. అనంతరం కర్ని రవి, భాగ్యలక్ష్మి దంపతులు ఉపాధికూలీలకు పని ప్రదేశంలో శీతల పానీయాలు అందజేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మోడీ మోజేష్,మేట్ అరిగెల కిషోర్,కర్ని చిన్నారి, నేలపాటి శైలజ, కారెం సక్కుబాబు, పొలమూరి లలిత, బందిల సతీష్, బుడితి గోపి, కుసుమే లావణ్య, రాజు, పి స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలను పాటించాలి:

సీఐ ప్రవీణ్ కుమార్



**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి):** ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కసాపురం పోలీస్ స్టేషన్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆటో డ్రైవర్లకు సూచించారు. శనివారం కసాపురం లోని ఆటో డ్రైవర్లతో సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై వెంకటస్వామి సమావేశం నిర్వహించి,ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. ప్రయాణికులను ఎక్కించుకు నేటప్పుడు..దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దాన్నారు. ఆటోలో ప్రయాణించే వారితో మర్యాదపూర్వకంగా నడుచు కోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కసాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఐ ఎఫ్ టి యు సంపూర్ణ మద్దతు

**ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్**




**గుంతకల్లు జూలై 21 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాల యం దగ్గర ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియ న్,జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిరసన దీక్ష చేపడుతున్న కార్మికులకు బి. సురేష్ ఆధ్వర్యంలో ఐ ఎఫ్ టి యు నాయకులు దీక్ష శిబిరం వద్దకు చేరుకొని దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియ న్,జేఏసీ ఆధ్వర్యంలో గత 13 రోజులుగా నిరసన కార్యక్రమా లను చేపట్టడం జరుగుతు న్నది.మరియు రాష్ట్రవ్యాప్తంగా గత 40 రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికులు దాదా పుగా 16 వేల మంది కార్మికు లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వివిధ రూపాలలో సమ్మె కార్య క్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని,రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికు ల సమస్యలు పరిష్కరించడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ కార్మికు లకు చాలీచాలని జీతాలు ఇచ్చి కార్మికుల శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నాయి.జీవో నెంబర్ 7 ప్రకారం టెక్నికల్ కార్మికులకు 29,200 నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 వేల రూపాయలు ఇవ్వవలసి ఉన్న 15000 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం కార్మికులను తీవ్ర మోసం చేస్తున్నది.15 సంవత్సరాలు సర్వీస్ ఉన్న కార్మికుల అందరినీ పర్మనెంట్ చేయాలి,ప్రతి కార్మికుడిని 62 సంవత్సరాల కు రిటైర్మెంట్ చేయాలి,హెచ్ ఆర్ పాలసీని అమలు పరచాలి,కార్మికులు విధి నిర్వహణలో మరణించడం,శాశ్విత అంగవైకల్యం ఉన్న పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ ను ఇవ్వాలి, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇవ్వాలి,మున్సి పాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఇవ్వాలి,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి,తదితర డిమాండ్లన్నిటిని ప్రభుత్వం వెంటనే అంగీకరించాలి.రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో మీటింగ్ లో ఆమోదించిన ఎనిమిది గంటల నుంచి పది గంటలకు పెంచే జీవోను వెంటనే ఉపసం బరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ఇవి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా తీసుకొని రావడం జరుగుతున్నది.ఈ లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని వీటిని దేశవ్యాప్తంగా తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతున్నది.రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు మించి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడానికి పనిగంట లు పెంచడానికి జీవోలు తీసుకొని రావడం జరుగుతు న్నది.తన ఎన్నికల మేనిఫె స్టోలో కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యుల రైజ్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్స రం అవుతున్న హామీని అమలు పరచకుండా కార్మికు లకు తీవ్ర ద్రోహం కూటమి ప్రభుత్వం చేస్తున్నదని మాట్లాడం జరిగినది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు,సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుపుతూ మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి,రామ్ దాస్,భాష తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఆర్డీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు






**బద్వేల్ జూన్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి గారి పర్యవేక్షణలో ఎస్ బి వి ఆర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి, బిజెపి నాయకులు బొజ్జ రోషన్న, కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ యం.సూర్యనారాయణ రెడ్డి, డీఎస్పీ రాజేంద్రప్రసాద్, బద్వేల్ తహసీల్దార్ ఉదయభాస్కర్ రాజు, గోపవరం తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈరోజు 5000 మందితో యోగా చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. యోగా చేయడం వలన మానసిక ,శారీరక ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. ఒత్తిడిని తగ్గించడానికి మరియు మానసిక స్పష్టతను పెంచడానికి తోడ్పడుతుందన్నారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా పర్యవేక్షించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యాసంస్థల అధిపతులు, మీడియా మిత్రులకు ,ప్రజలకు మరియు నెలరోజులపాటు యోగా శిక్షణ ఇచ్చిన అమర్నాథ్ రెడ్డి, నందగోపాల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎల్.కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 6.00 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు బండారు. సన్యాసిరావు, గ్రామపెద్దలు ముఖ్య అతిథులుగా విచ్చే శారు. అనంతరం పాఠశాల ఫిజిల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు 200 మంది విద్యార్థులు, సచివాలయం సిబ్బంది, అతిథులు, గ్రామ పెద్దలతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ యోగాసనాలను నిరంతరం సాధన చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని, మీ ఆయుష్షు పెరుగుతుందని అన్నారు. ముఖ్యఅతిథి తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు బండారు సన్యాసిరావు మాట్లాడుతూ శరీర వ్యాయామ విధానాలనే యోగాసనాలు అని గుర్తు చేశారు. యోగాసనాలు సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక రంగాల్లో మనిషి శుద్ధి అవుతాడని స్పష్టం చేశారు. అదేవిధంగా రోజు ఉదయం ఒక గంట యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే గాక, హాస్పిటల్స్ కి వెళ్లే భాద తప్పుతుందని అన్నారు.ఈసందర్భంలో చివరగా యోగా పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను చైర్మన్ బండారు సన్యాసిరావు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి వరప్రదాయిని యోగా.

**పాలకొల్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ (కొట్టి రామం) జూన్ 21.** ,యోగ ఒక విద్య కాదని ఆరోగ్య వరప్రదాయిని అని యోగ సంజీవిని వలె పనిచేసే దివ్య ఔషదమని ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్రలో భాగంగా స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో శనివారం యోగ కార్యక్రమం జరిపారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులతో పాటు వివిధ కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొని యోగాసనాలు చేసారు. విశాఖపట్నం లో జరుగుతున్న యోగా కార్యక్రమాన్ని అనుసరిస్తూ యోగాసనాలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ యోగ వలన అనేక ఉపయోగాలున్నాయని మన ప్రాచీన ఋషులు రూపొందించిన వివిధ ఆసనాలలో ఆరోగ్య సూత్రాలు ఇమిడి ఉన్నాయని అన్నారు. మారుతున్న జీవన శైలిలో ఔషధాలకంటే యోగాసనాల ద్వారా మనిషి నడవడిలో మార్పుతెచ్చుకోవచ్చనే రహస్యాలు ఆ రోజులలోనే గ్రంథస్థంచేసి మహానీయులు మనకు అందించారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి శ్రీకృష్ణ, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ కె భద్రాచలం,అకడమిక్ కో ఆర్డినేటర్ డా వి యామిని,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి,ఆంగ్ల విభాగాధిపతి యన్ వి డి దినకరన్ యన్ యస్ యస్ యూనిట్ ఆఫీసర్స్ డా యం రామకృష్ణ డా విజయలక్ష్మి, అధ్యాపకులు శివకృష్ణ వంశీ, పార్థసారధి మన్మథరావు, రవికుమార్ వి.శిరీష, బి.ఆశాజ్యోతి ఎస్ శ్రీదేవి జి డి శ్రీనివాసరావు రమేష్ కుమార్ చిన్ని స్వర్ణలత దుర్గేశ్వరి అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో ప్రశాంతమైన జీవనం




**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి):** యోగ సాధన తో ప్రశాంతమైన జీవనం లభిస్తుందని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ కే.సీ.హరికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కే.సి హరికుమార్ మాట్లాడు తూ దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని అన్నారు.యోగా సాధన ద్వారా మానసిక వికాసం, ఏకాగ్రత పెంచుకోవచ్చని తెలిపారు.యోగా సాధన వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.యోగాని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానికే దక్కుతుందని ఆయన తెలిపారు.మనిషి సంతోషంగా ఉండటానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోజు యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆయన సిబ్బందిని విద్యార్థులను కోరారు.యోగా వల్ల శారీరిక దారుఢ్యం, మానసిక ప్రశాంతతతో పాటు విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత,ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు.నేడు ప్రపంచవ్యాప్తంగా యోగాను ఎంతో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చిన వారు మన ప్రధాని నరేంద్ర మోడీ అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో యోగ మాస్టర్లు భాస్కర్ రెడ్డి,బాలాజీ లు అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు యోగాసనాలను చేయించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరిం చుకొని కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి గోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సురేష్ బాబు,అధ్యాపకు లు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవితం వైపు.

**యోగాంధ్ర 2025 విశాఖపట్నం.**






**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** విశాఖపట్నం:- ఈరోజు ఉదయం విశాఖ ఆర్కే బీచ్ లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం. సందర్భంగా జరిగిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" యోగా మన పూర్వీకుల నుంచి లభించిన అమూల్యమైన సంపద, ప్రపంచానికి యోగా విలువను పరిచయం చేసింది మన దేశమే అన్నారు. చిన్న వయస్సు నుంచి ప్రతీ ఒక్కరూ యోగాను జీవిత భాగంగా చేసుకొని, దాని ద్వారా శారీరక మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు...

# ఎస్.ఎఫ్.ఐ 18 అఖిల భారత మహాసభలను జయప్రదం చెయ్యండి

## 55 ఏళ్లుగా ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం... పి రామ్మోహన్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 18 వ ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభల పోస్టర్ ను స్థానిక ఎల్బీజీ భవన్ నందు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం ఆవిష్కరించడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుండి 30 వరకు కేరళలో గల కొజికోడ్ లో అఖిల భారత మహాసభలు జరగబోతున్నాయి అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని కోరుతున్న ఎస్ఎఫ్ఐ ఈ ప్రాంగణానికి పాలస్తినా నగర్ అని పేరును పెట్టి పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దురాగతాన్ని చాటి చెబుతుందని తెలిపారు. ఈ మహాసభలలో విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చలు జరుగుతాయని, దానిలో భాగంగా నూతన విద్య విధానం 2020 ద్వారా వచ్చే విపత్తులు పై చర్చలు జరుపుతామని,అలాగే కొత్తగా తెస్తున్న జీవోలు విద్యావిధానాన్ని వెనక్కు నెట్టేలా ఉన్నాయని దానిలో భాగంగా పాఠశాలలు మూసివేసే జీవో నం.19.20.21 లను రద్దు చెయ్యాలని, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థకు వచ్చేపాట్లు మాత్రం మారడం లేదని ,గత ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రభుత్వాలు చేసిన ఇప్పుడు గత ప్రభుత్వ బాటలోనే నడుస్తూ విద్యావ్యవస్థని నాశనం చేసే పనులకు దారిస్తుంది అని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని వెనుకకు నెట్టేలా, ప్రయివేటు మరియు కార్పొరేట్ విద్యావిధానానికి ముందుకు తీసుకువెళ్లేలా ఈ ప్రభుత్వాల తీరు కనిపిస్తుందని తెలియజేసారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా చేస్తుంది అని అయితే ఈ రాష్ట్రం లో నిరుద్యోగ శాతం పెరుగుతున్నా పట్టించుకొని ప్రభత్వం ఉద్యోగంధ్రా గా ఎప్పుడు చూపిస్తారని, నిరక్ష్యారస్యత అధికంగా వుంది మరి విద్యాంధ్ర గా ఎప్పుడు తీర్చిదిద్దుతారు అని ప్రశ్నించారు. చాలా మందికి వైద్య సదుపాయాలు అందడం లేదు అలాంటప్పుడు ఆరోగ్యాంధ్రా




ఎప్పుడు చేస్తారు అని ప్రశ్నించారు. దానితోపాటుగా విజయనగరం జిల్లా ప్రభుత్వానికి, ఎస్ఎఫ్ఐ విద్యారంగా సమస్యలను అనేకసార్లు తెలియజేస్తున్న పట్టించుకొవడం లేదని కచ్చితంగా సమస్యల పరిష్కరానికై ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు. కావున ఈ అఖిల భారత మహాసభలను మేధావివర్గం,విద్యార్థులు ప్రజలందరు జయప్రదం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీఎచ్ వెంకటేష్ మరియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు వి చిన్నబాబు, జే రవికుమార్,పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# .యోగాంధ్ర పేరుతో గిరిజన విద్యార్థులకు నరకం చూపిస్తున్న కూటమి ప్రభుత్వం

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** యోగాంధ్రకు 26 వేల మంది గిరిజన విద్యార్థులు విశాఖకు తరలింపు. -గిరిజన పిల్లలలో 60% మంది పోషకాహార లోపం. -ముందు స్కూల్స్, కాలేజీల్లో మంచి ఫుడ్ , స్పోర్ట్స్ స్కూల్స్ పెట్టండి. అప్పుడు యోగాలేంటి కర్మ... ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్స్ తెస్తారు...-కావాల్సింది యోగాంధ్ర కాదు ఉద్యోగాంధ్ర, విద్యాంధ్రప్రదేశ్, ఆకలి రహిత ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ .నాగభూషణం .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం మంచిది అయినప్పటికీ ఆ పేరుతో గిరిజన విద్యార్థులకు నరకం చూపించడం సరైన పద్ధతి కాదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. నాగభూషణం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని సంక్షేమ వసతి గృహాలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని శాశ్వత సొంత భవనాలు లేక విద్యార్థులు చాలీచాలని రూములతో ఇబ్బందులు పడుతూ చదువును కొనసాగిస్తున్నారని ముఖ్యంగా గిరిజన వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక సమయానికి సరైన వైద్యం అందక విష జ్వరాలతో పాము కాటు తో చనిపోవడం



జరుగుతుందని దీనిపై ఏ ఒక్క ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడ వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు మానసిక ఆరోగ్యం అందించే ఆటలు కూడా దూరం అవుతున్నాయని గుర్తు చేశారు మరోపక్క డిగ్రీలు పూర్తి



చేసుకుని పట్టాలు పట్టుకుంటూ ఉద్యోగాలు లేక రోడ్లమీద పడ్డారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కావాల్సింది యోగాంధ్ర కాదు ఉద్యోగాంధ్ర, విద్యాంధ్రప్రదేశ్, ఆకలి రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని కోరారు

## నిరుద్యోగ భరోసా నెరవేర్చాలంటూ యువజన విభాగం నిరసన ర్యాలీ పిలుపు




**బాపట్ల జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో జూన్ 23న బాపట్లలో నిరుద్యోగ యువతకు మద్దతుగా నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ మేరుగ చందన్ నాగ్ వెల్లడించారు. బాపట్లలోని రథం బజార్ లో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా నిరుద్యోగ భృతిగా హామీ ఇచ్చిన 3000 వేల రూపాయలు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ, పార్టీ ఆఫీస్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు .అంతకుముందు, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ర్యాలీలో జిల్లావ్యాప్తంగా యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, జిల్లా విభజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, ప్రచార విభాగం అధ్యక్షుడు డేవిడ్, జోగి రాజా, ఇతర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..





**పాతపట్నం జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం రవీంద్ర భారతి ప్రయివేటు పాఠశాలలో నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థుల చేత వివిధ రకాలైన ఆసనాలు వేయించి వాటి యొక్క ఉపయోగాలు తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాయుడు బి.ప్రభాకర్ మాట్లాడుతూ ఆధునిక జీవన సైలి లో ఒత్తిడిని ఎదుర్కొని ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగాను చేయాలని పూర్వీకులు మనకు ఇచ్చిన ఈ అపూర్వమైన సాధనను అనుసరించాలని మనకు సంపూర్ణ ఆరోగ్యమే ధన మని యోగా యొక్క లాభాలు తెలియజేస్తూ, ఈ ఒక్క రోజే కాకుండా మన దైనందిన జీవితంలో యోగా అనేది ఒక భోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేసారు.ఈ కార్యక్రముంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు..

# సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్లో యోగ డే.







**పాతపట్నం జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్..** సెయింట్ఆన్స్ కాన్వెంట్ స్కూల్ లో యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. స్కూల్ డ్రిల్ మాస్టార్లా పర్యవేక్షణ లో, విద్యార్థులచే యోగాసనాలు,ప్రణాయామం చేయించారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగాను జీవితం లో ఓ భాగం చేసుకోవాలనిఅన్నారు. విద్యార్థులు యోగాబ్యాసం చేయడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రిన్లీ పాల్ అన్నారు. కరస్పాండెంట్ లీమ జాన్ మాట్లాడుతూ విద్యార్థులు శరీరాన్ని ధ్రుడంగా ఉంచితే, మానసికంగా బలంగా ఉంటారని తెలిపారు. యోగా సాధన వలన ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని వైస్ ప్రిన్సిపాల్ జెస్సో ఆన్,అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయుల వసంతరావు, రాజశేఖర్, షణ్ముఖ, ఊర్మిళా, 8వ తరగతి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ధర్నా కు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ మండల అధ్యక్షులు

టి.సురేశ్




**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర చేపట్టిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ధర్నాకు ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు టి.సురేష్ సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.సురేష్ మాట్లాడుతూ 15 సంవత్సరాల పైబడిన ఇంజనీరింగ్ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలి అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేసి అత్యవసర విభాగమైనటువంటి నీటిసరఫ రా,వీది దీపాలు,పార్కులోటౌన్ ప్లానింగ్ మరియు,ఇంజనీరింగ్ అన్ని విభాగాల వారికి 29,200 ఇవ్వాలి,జీవో నెంబర్ 7న రద్దు చేయాలి,హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి, సీనియార్టీ ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో అన్ని ట్రేడ్ యూనియన్ సంఘాలన్నీ కలిసి పెద్ద ఎత్తున ధర్మా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నరసయ్య,ప్రజానాట్యమం డలీమండల కార్యదర్శి పుల్లయ్య,చేనేత సంఘం కార్మిక సంఘం నాయకుడు నాగేంద్ర,సిపిఐ నాయకులు నూర్ భాషా,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన ఏ.వీ.ఎస్.ఓ నియామకం...

**జూన్ 21, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన ఏ వి ఎస్ ఓ గా రాధాకృష్ణ కృష్ణమూర్తి బాధ్యతలను చేపట్టారు.ఆయన రాష్ట్ర ఇంటలిజెన్స్ సంస్థ నుండి సాధారణ బదిలీలలో భాగంగ ఏవీఎస్ఓ గా నియమితులయ్యారు. బాధ్యతలను చేపట్టిన నేపథ్యంలో ఆయన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతోనే ఈ బాధ్యతలను చేపట్టగలిగానాని హర్షం వ్యక్తం చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి




ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శన ఏర్పాట్లు చేస్తామని ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఇదివరకు ఏవీఎస్ఓ గా బాధ్యతలు నిర్వహించిన సతీష్ కుమార్ తన మాతృ సంస్థకు బదిలీ అయ్యారు

## యోగా వలన మనసు ప్రశాంతత...




**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట : యోగాసనాలు సాధన చేయడం వలన మనసు ప్రశాంతంగా ఉంటుంది. చేసే పనిలో చురుకుదనం కలుగుతుంది, ఆలోచన శక్తి పెరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెండెంట్ వై.ఉపేంద్ర కుమార్ అన్నారు. 'యోగా'డే సందర్భంగా సూపరింటెండెంట్ ఉపేంద్ర కుమార్ పర్యవేక్షణలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో యోగాసనాల కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమంతప్పకుండా యోగాసనాలు సాధన చేయాలని, తద్వారా వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు, సీనియర్ న్యాయవాదులు డబ్ల్యు.ఎన్. శర్మ, బి.త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు..

## పుస్తకాలు అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారస్తు లపై చర్యలు తీసుకోవాలని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ కి ఎమ్మార్పీఎస్ వెంకటేష్ ఫిర్యాదు

**గుంతకల్లు జూన్ 21 (ప్రజా జ్యోతి):** చదువులు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల. తల్లిదండ్రులు నుండి అధిక ధరలు దోపిడీ చేస్తున్న.. పుస్తకాల అమ్మకదారులు విద్యా సంస్థల. యాజమాన్యాలు తో కుమ్మక్కై అలాగే పుస్తకాలు నోట్ పుస్తకాలూ అమ్మకాలు జరిపే షాపుల పైన కఠిన చర్యలు.తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ గుంతకల్లు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ కి వినతి పత్రం ఇచ్చి ఫిర్యాదు చేశారు.వెంకటేష్ మాట్లాడుతూ సామాన్యుడికి విద్యను దూరం కాకుండా విద్యా అవకాశాలు కాపాడాల ని,విద్యార్థుల పుస్తకాల మీద ఉన్న అసలుధరల.కంటే అధిక ధరలకు ఎటువంటి బిల్లులు ఇవ్వకుండా జీరో బిజినెస్ చేస్తున్న వ్యాపారస్తులు మీద చర్యలు తీసుకోవాలని గుంతకల్లు లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ శంకర్ ని కోరారు.



# అందరి సహకారంతో యోగాంధ్ర సక్సెస్..





విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్. ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పని చేశారన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్. జూన్ 21న నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవం పోలీసు అధికారులు, సిబ్బంది ఇతర శాఖలతో సమన్వయంతో పని చేయడం, బందోబస్తు విధులను సమర్ధవంతంగా నిర్వహించడంతో యోగాంధ్ర కార్యక్రమం. విజయవంతం అయ్యిందని విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 21న అన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన బందోబస్తు, భద్రత విధులను పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించారన్నారు. విశాఖ ఐటి సెజ్ నుండి కాపుల ఉప్పాడ వరకు ఏర్పాటు చేసిన 59 కంపార్టుమెంట్లలో ప్రజలు చేరుకొనే విధంగా ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పని చేశారన్నారు. యోగాంధ్ర కార్యక్రమంకు బస్సుల్లో ప్రజలు చేరుకున్న తరువాత ఆయా వాహనాలకు కేటాయించిన పార్కింగు స్థలాల్లోనే వాహనాలను నిలుపుదల చేశారన్నారు. కార్యక్రమం ముగిసిన తరువాత కూడా ట్రాఫిక్ ఎటువంటి అవాంతరాలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ రెగ్యులేషను సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. చేసారన్నారు. ముఖ్య వ్యక్తుల భద్రత దృష్ట్యా జిల్లా మీదుగా విశాఖపట్నం వెళ్ళే కొత్తవలస మండలం చింతలపాలెం, డెంకాడ మండలం రాజాపులోవ వద్ద రెండు చెక్ పోస్టులను ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, ట్రాఫిక్ డైవర్షన్స్ సత్ఫలితాలు ఇచ్చాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఐటి సెజ్ నుండి కాపుల ఉప్పాడ వరకు ఏర్పాటు చేసిన 59 కంపార్టుమెంట్లలో భద్రత, బందోబస్తు విధులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, డీఐజీ ఫకీరప్ప, బెటాలియన్ ఐజీ బి.రాజకుమారి ఎప్పటికప్పుడు జూన్ 21న ఒంటి గంట నుండే పర్యవేక్షిస్తూ భద్రత, బందోబస్తు విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐజీ బి.రాజకుమారి, డీఐజీ ఫకీరప్ప, ఎఆర్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీలలో ఎంటీఎస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

డీఈఓ కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి



**బద్వేల్ జూన్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** 22 వ తేదీ నిర్వహించ తలపెట్టిన కౌన్సిలింగ్ లో ఎంటీఎస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని యుటిఎఫ్ జిల్లా శాఖ డీఈవో కు విజ్ఞప్తి చేసింది. శనివారం సాయంత్రం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ ఎంటీఎస్ ఉపాధ్యాయులకు నిర్వహించ తలపెట్టిన కౌన్సిలింగ్ నందు ప్రదర్శించిన ఖాళీలు అసంబద్ధంగా, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. నిబంధనల మేరకు ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేక రిలీవ్ కాకుండా నిలిచిపోయిన వారి స్థానాలను మాత్రమే చూపించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ఖాళీలను చూపెట్టడం జరిగిందన్నారు. దీనివల్ల బదిలీ పొంది రిలీవర్ లేక నూతన పాఠశాలలో చేరలేక అదే స్థానంలో కొనసాగాల్సి వస్తున్నదన్నారు. దీంతోపాటు తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఎంటీఎస్ ఉపాధ్యాయులు సుదూర ప్రాంతానికి వెళ్లి పని చేయాల్సి వస్తున్నదన్నారు. ఈ విధానం ఎంటిఎస్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించడంతోపాటు, సాధారణ బదిలీలలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులు సైతం రిలీవర్ లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై తక్షణమే స్పందించి ఇప్పుడు ప్రదర్శించిన ఖాళీలను మార్చు చేయాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల నుండి పూర్తిస్థాయిలో బదిలీ పొంది, రిలీవర్ లేక ఖాళీగా ఉన్న అన్ని స్థానాలను ఖాళీలుగా చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎస్ ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ స్కూల్లో యోగా డే

యోగా వలన మానసిక ప్రశాంతత...





**పాతపట్నం జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్** 11వ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పిలుపు మేరకు విక్టరీ పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ప్రముఖ యోగా మాస్టర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు, ఆధ్యాత్మిక ప్రవచకులు ఢిల్లేశ్వరరావు గురుదేవ్ పర్యవేక్షణ లో ఉపాధ్యులు, విద్యార్థులు యోగాసనాలు వేసి, ప్రణాయామం చేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగాను జీవితం లో ఓ భాగం చేసుకోవాలని గురుదేవ్ అన్నారు. విద్యార్థులు యోగాబ్యాసం చేయడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని యోగాసనాలు సాధన చేయడం వలన మనసు ప్రశాంతంగా ఉంటుంది. చేసే పనిలో చురుకుదనం కలుగుతుంది, ఆలోచన శక్తి పెరుగుతుందని 'యోగా'డే సందర్భంగా ప్రతి ఒక్కరూ క్రమంతప్పకుండా యోగాసనాలు సాధన చేయాలని, తద్వారా వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు వేయించారు. ప్రిన్సిపాల్ శంకరనారాయణ అన్నారు. విద్యార్థులు శరీరాన్ని ధృడంగా ఉంచితే, మానసికంగా బలంగా ఉంటారని డైరెక్టర్ అప్పారావు తెలిపారు. యోగా సాధన వలన ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని తాకేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస , లత్సయ్యపేట ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేసిన కూన లోకనాధం , గండెం రామారావులు ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఇతర పాఠశాలలుకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు తాడివలస మోడల్ ప్రైమరి స్కూల్ కు గురుగుబెల్లి మురళీ కృష్ణ ప్రధానోపాధ్యాయులుగా, తమ్మినైన శ్రీనివాసరావు, సంపతిరావు ధనంజయరావు లు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా బదిలీ పైన ఇక్కడకు రావడం జరిగింది. వీరికి తాడివలస, గంద్రేడు గ్రామాల పాఠశాలల్లో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూన రంగారావు, తమ్మినైన శ్రీరామ్ , కూన మల్లేస్వర రావులు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఆధ్వర్యంలో బదిలీ పై వెళ్లినవారికి బదిలీ శుభాకాంక్షలు, అలాగే బదిలీ పై వచ్చిన వారికి సాదర స్వాగతం పలుకుతూ వారి సేవలకు గుర్తింపుగా మెమంటోలు అందచేస్తూ దుస్సాలవాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమమంలో గ్రామ పెద్దలు తమ్మినైన లక్ష్మణరావు, సీపాన భాస్కర రావు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్,యం,సి చైర్మన్ ప్రతినిధి తమ్మినైన బాలకృష్ణ, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాలలో యోగా కార్యక్రమాలు.



**అనంతగిరి జూన్.21 ప్రజాజ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో ఎగువ శోభ. అనంతగిరి. కోనాపురం. చిలకలగేడ్డ .పెద్దబిడ్డ. గుమ్మ. లంగుపర్తి. కాశీపట్నం. జీనబాడు. పినకోట.పెద్దకోట తదితర పంచాయతీ గ్రామాలలో శనివారం నాడు నాయకులు. యువకులు .విద్యార్థులు యోగ కార్యక్రమాలు చేశారు. పెద్ద బిడ్డ గ్రామ పంచాయతీ కేంద్రంలో పంచాయతీ సర్పంచ్ పెంటమ్మ. టి.డి.పి పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ఎగువ శోభపంచాయతీ కొత్తవలస గ్రామంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ బాబి తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎన్నడూ లేని విధంగా గిరిజన గ్రామాలలో పండగ వాతావరణం కనిపించడం విశేషం..


## జిన్నూరు ఆరోగ్య ఉప కేంద్రానికి కుర్చీల బహుకరణ.





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 21.**పాలకొల్లు నియోజకవర్గం లోని జిన్నూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం కు స్థానిక దాతలు కొప్పర్తి సూర్యనారాయణ, కొప్పర్తి రాజేష్ కుమార్ లు కుర్చీలు బహుకరించారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వస్తున్న పేషెంట్స్ కూర్చోవడానికి తగు కుర్చీలు లేకపోవడాన్ని గమనించి కుర్చీలు బహుకరించినట్లు వారు తెలిపారు. కొప్పర్తి నర్సింహామూర్తి, యలకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు పోస్టర్ ఆవిష్కరణ..



**పాతపట్నం జూన్ 21, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం స్థానిక ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి డా,వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద శనివారం, పాతపట్నంవైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలతో కలసి వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మద్దు తాతయ్య మాస్టారు ,బొచ్చు. నారాయణమూర్తి. ఏనుగుతల .సూర్యం, తూలుగు. ప్రవీణ్, పడాల. రంజిత్ ,ఎస్. మురళి, తమ్మిరెడ్డి. వంశీ,పనుకు.మోహన్,కే.జీవిసు, పడ్డ.నేతాజీ, గుమ్మడి చలపతి, బమ్మిడి.శేఖర్, మజ్జి, వరద రాజు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు..

## యోగాంధ్ర లో మండల నేతలు





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పొందూరు మండల టిడిపి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా టి.ఎన్.టి. యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము , చింతాడ వాసు దేవ రావు,ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు , పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలుసుకుంటూ యోగాసనాలు వేశారు.యోగాంధ్ర కార్యక్రమం తో యావత్తూ ప్రపంచం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడి సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో యోగాంధ్ర కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిందన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



**బేతంచెర్ల: జూన్ 21(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం, హైస్కూల్ శ్రీ నగర్ యందు 10 వ తరగతి చదువు తున్న వనమాలి సుమిత్ర అనే బాలిక తన బాల్యం లోనే తల్లి దండ్రులను కోల్పోయింది. బాగా చదివి డాక్టర్ కావాలన్నదే ఆ బాలిక కల ఆర్థిక ఇబ్బందుల వలన ఆ బాలిక చదువు ఆగి పోకూడదని అమెరికా లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న రమేష్ కుమార్ పది వేల రూపాయలు ఆర్థిక సహాయం లైఫ్ యువనేత్ర సేవా సమితి ద్వారా అందించారు. పాఠశాల వైస్ ప్రెసిడెంట్ యం. మధు మోహన్ రెడ్డి ఆ బాలికకు ప్రతి సంవత్సరం ఐదు వేల రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించారు. శ్రీ సరస్వతి శిశుమందిరం, శ్రీ నగర్ కాలనీ యందు జరిగిన ఈ కార్యక్రమం లో పాఠ శాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ యం. మధు మోహన్ రెడ్డి , కమిటీ సెక్రటరీ ఎస్ మద్దిలేటి స్వామి , ట్రె జరర్ మాణిక్యం మరియు యువ నేత్ర సమితి సభ్యులు బ్లడ్ శ్రీను, అక్బర్ హుస్సేన్, అజయ్ పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com